# రేవంత్‌రెడ్డి.. లక్కీడిప్ సీఎం

- బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



మాట్లాడుతున్న బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, మే 5 : కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలను నమ్మి ప్రజలు ఓటేస్తే.. రేవంత్ లక్కీ డిప్ తగిలి సీఎం అయ్యాడు తప్పా.. అయన సొంత ఇమేజ్‌తో కాదని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఆరోపించారు.ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న భావన లేకుండా ఆయన భాష, మాట్లాడే విధానాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాళికాంబ కన్వెన్షన్ హాల్‌లో సీనియర్ విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్స్ ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఓట్ల కోసం స్వార్థ రాజకీయాలు చేస్తూ దేశాన్ని ముక్కలు చేసే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. మహిళలను ఎలా గౌరవించాలో తెలియని వ్యక్తి, మన రాష్ట్రానికి సీఎం అవడం సిగ్గుచేటన్నారు. ఈ వ్యాఖ్యలను జి ల్లాలోని ఏడుగురు ఎమ్మెల్యేలు ఖండించాలని, వాళ్ల ఇళ్లల్లో మహిళలను ఇలా మాట్లాడితే ఊరుకుంటారా అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల పే రుతో కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసి లబ్ధిపొందేలా చూస్తుందన్నారు. పాలమూరు అభివృద్ధి కోసం వృద్ధులు, పెన్షనర్లు ఆలోచించి ఓటేయాలని కోరారు.

***మళ్లీ బీజేపీదే అధికారం***

మిడ్జిల్, మే 5: మోదీ నాయకత్వంలో ముడోసారి అధికారంలోకి రాబోతున్నట్లు బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో రోడ్‌షో నిర్వహించారు.

***కాంగ్రెస్ గారడీని నమ్మొద్దు..***

రాజాపూర్, మే 5: కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే ఆరు గ్యారెంటీల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

| SNo. | VEHICLE NO. | DISCRIPTION | MODEL |
|---|---|---|---|
| 1 | AP22AD-0787 | JOHN DEERE 5310 HARVESTER | 2010 |
| 2 | AP22AQ-7498 | MAHINDRA 475 DI | 2013 |
| 3 | TS06EM-4480 | JOHN DEERE 5310 | 2016 |

పై వాహనం తేది : 08-05-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No.1-5-41, 2nd Floor, Opp: Susrutha Peoples Hospital, Newtown, Mahabubnagar - 509001.
Ph. 08542-293147, Telangana.

## Form C-1

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA, Son of Late B.R.SAVARANNA aged 57 Years, resident of H.No.1-61, Santhosh Nagar, Aalampur, Jogulamba Gadwal District, Telangana- 509152**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**12-NAGARKURNOOL (SC) Parliamentary Constituency, TELAGNANA**

I, **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| SI No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | Not Applicable | FIR No.90/2023, Bejjur Police Station, Kumarambheem Asifabad District | Case is under investi-gation. | U/s.188 of IPC. It is alleged that, conducted public meeting at munjampally village and violated model code of conduct. |
| 2) | Not Applicable | FIR No.221/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.188 of IPC r/w 7 RIA. It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct. |
| 3) | Not Applicable | FIR No.234/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.395, 307, 427, 171-F, r/w 34 of IPC. It is alleged that, stopped vehicle of the complainant and damaged vehicle, snatched 25,000/- and attempted to kill. |
| 4) | Not Applicable | FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District. | Case is under investi-gation. | U/s.143, 341, 188, r/w 149 of IPC. It is alleged that, being a member of an unlawful assem-bly,conducted rally with BSP party flags beyond the permitted route. |
| 5) | Not Applicable | FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District. | Case is under investi-gation. | U/s.153-A, 295-A, 298, r/w 34 of IPC. It is alleged that promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language etc., and doing acts prejudicial to main-tenance of harmony. |

(B) Details about cases of conviction for criminal offences

| SI No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 3 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-
**Dr.PRAVEEN KUMAR REPALLE SIVA**

# దేవుళ్ల పేరుతో రాజకీయం సిగ్గుచేటు

- పదేండ్ల అభివృద్ధిని చూసి ఓటెయ్యండి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి



రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మందిపల్లి కాంగ్రెస్ నాయకులు

మరికల్, మే 5 : కాంగ్రెస్ పార్టీ దేవుడిపై ఒట్టు వేసి రాజకీయం చేస్తుండగా బీజేపీ దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్నదని, ప్రజలు పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని బీఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మాద్వార్, పెద్దచింతకుంట గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్పా ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదన్నారు. వృద్ధులకు రై,4వేల పింఛన్, రైతులకు రుణమాఫీ, ఎకరాకు 15వేల రైతు బంధు, కల్యాణలక్ష్మి పథకంతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పినా అమలు కావడం లేదన్నారు. రైతు సంక్షేమ కోసం పని చేసిన కేసీఆర్‌ను మార్పు పేరుతో తిరస్కరించారని, రైతులను మోసం చెసిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, మండలాధ్యక్షుడు తిరుపతయ్య, తీలేరు సింగిల్‌విండో అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, నాయకులు మల్లేశ్, సంపత్‌కుమార్, హన్మిరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, విష్ణుకాంత్‌రెడ్డి, బసంత్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

***బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు***

ధన్వాడ, మే 5 : మందిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కాంతారెడ్డి, లక్ష్మీనారాయణ, మాధవరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాఘువేందర్‌రెడ్డి, సంజప్పతోపాటు సుమారు 50 మంది ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎం.వెంకట్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, సురేందర్‌రెడ్డి, సంపత్‌కుమార్, రాజవర్ధన్‌రెడ్డి, ప్రమీలమ్మ, వెంకటయ్య, సుదర్శన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, గొల్లనర్సింహులు, కొండారెడ్డి, శంకర్, మాధవరెడ్డి, నారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డి, శ్రీనివాసులు, గండిబాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు బోగస్

- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



వడ్వాట్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మాగనూర్, మే 5: ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆరు నెలలైనా అమలు చేయడం లేదని, ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మన్నెకు మద్దతుగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి ఆదివారం మాగనూరు మండలం కొత్తపల్లి, నేరడుగం, వ డ్వాట్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సతీమణి గీతారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మన్నె శ్రీనివాస్ రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి సలీం, బీఆర్ఎస్ మాగనూరు మండలాధ్యక్షుడు ఎంపీటీసీ ఎల్లారెడ్డి, వాసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

***రాష్ట్రాన్ని కాపాడుకుందాం..***

మక్తల్ టౌన్, మే 5: బీఆర్ఎస్ అభ్యర్థి మన్నెను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు రాజుల ఆసిరెడ్డి అన్నారు. ఆదివారం మక్తల్ మండలంలోని చిట్యాల, జక్లేర్, గుడిగండ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మారుతీగౌడ్ ఉన్నారు.

***కోటకదిరలో ఇంటింటి ప్రచారం***

పాలమూరు, మే 5: మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోటకదిరలో ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు మస్తాన్ ఉన్నారు.

***దేవరకద్రలో..***

దేవరకద్ర, మే 5 : పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ తిరుపతయ్య ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

***మోసకారులను నమ్మొద్దు..***

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల) మే 5 : చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలంలోని గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి మన్నెకు మద్దతుగా ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు.

***గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం..***

భూత్పూర్, మే 5 : మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్నాసాగర్‌లో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ప్రచారం చేశారు.

***ఊట్కూర్‌లో ..***

ఊట్కూర్, మే 5: మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, వడ్ల మోనప్ప, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

***బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి***

రాజాపూర్, మే 5: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నెకు మద్దతుగా రాజాపూర్, నర్సింగ్‌తండా, కల్లెపల్లి, ఇబ్రహీంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, మాజీ ఎంపీపీ నర్సింహులు, యూత్‌వింగ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్ పాల్గొన్నారు.

***నవాబుపేట మండలంలో..***

నవాబ్‌పేట, మే 5: మండలంలోని నవాబ్‌పేట, యన్మన్‌గండ్ల, ఇప్పటూర్, కారుకొండ, కాకర్లపహాడ్, తీగలపల్లి, అమ్మాపూర్, కొల్లూరు, పోమాల, సిద్దోటం, జంగమయ్యపల్లిలో నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

మక్తల్ టౌన్, మే 5: రాష్ట్రంలో ముదిరాజ్‌ల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే వారిని బీసీ-డీ నుంచి ఏ లో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని పాలమూరు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధ్యక్షతన స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఉదయం మక్తల్ నియోజకవర్గం ముదిరాజ్ కులస్తుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు. మక్తల్ నియోజకవర్గంలో ముదిరాజ్‌ల సంఖ్య బలంగా ఉందని, వారు ఏమనుకుంటే అదే జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో ఎంపీగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వెంకటేశ్, బి.నర్సింలు, శ్రీహరి, ముదిరాజ్ ఉన్నారు.

# పండ్ల వ్యాపారులకు పూర్తి మద్దతు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి




మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, మే 5 : మహబూబ్‌నగర్ పండ్ల వ్యాపారులకు తన పూర్తి మద్దతు ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పట్టణ వ్యాపారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండ్ల వ్యాపారులకు చాలా సౌకర్యాలు చేయాల్సిన అవసరం ఉందని, అది తన బాధ్యత అన్నారు. దాదాపు 11వేల మంది కూరగాయలు, పండ్ల వ్యాపారాలు చేస్తున్నారని, కొందరి ఆర్థిక పరిస్థితి బాగాలేదన్నారు. వారికి బ్యాంకు వారితో మాట్లాడి రుణాలు ఇప్పించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్.పి.వెంకటేశ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, అబ్దుల్‌నిసార్, ఎండీ హుస్సేన్, మునావర్, అక్సర్, షాహెద్, ఖాజా, నియాజ్ తదితరులు పాల్గొన్నారు.

***ఎన్నికల ప్రచారం..***

హన్వాడ, మే 5: మండలంలోని కిష్టంపల్లి, గొండ్యాల, లింగన్నపల్లి గ్రామాల్లో ప్రచారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్, నాయకులు సురేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీయూలో ప్రాంగణ ఎంపికలు

పాలమూరు, మే 5: మహబూబ్‌నగర్ పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇటీవలే హెటిరో డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్‌లో 92 మంది ఎంపికయ్యారని పీయూ ప్లేస్మెంట్ అధికారి డా.అర్జున్‌కుమార్ తెలిపారు. అదే విధంగా పరీక్ష ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఈరోజు ఫైనల్ లిస్టు రూపొందించామని, ఒకేసారి 63 మంది క్యాంపస్ విద్యార్థులు, 29 అనుబంధ కాలేజీల విద్యార్థులు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. త్వరలోనే నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో బీజేపీ గెలుపు ఖాయం

- బీజేపీలో చేరిన మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి

మహ్మదాబాద్, మే 5: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దేశాయిపల్లి ఎక్స్ రోడ్డులో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం హోదాలో గాడిద గుడ్డు అని ప్రదర్శించి తెలంగాణ ప్రజలకు ఆరు గాడిదగుడ్లు చూపినట్లు ఉందని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి గుడ్ల స్కాంలో ఇరుక్కున్నారని, గుళ్లను కూల్చి, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేశారని, అలాంటి వారు నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని విమర్శించారు. దేశంలో మరోసారి మోదీ ప్రభుత్వం రాబోతుందన్నారు. అనంతరం ఉమ్మడి గండీడ్ మండల మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి రాములుతో పాటు కంచన్‌పల్లి, వెంకట్‌రెడ్డిపల్లి, ఆశిరెడ్డిపల్లి, అంచన్‌పల్లి, నంచర్ల, గ్రామాల వివిధ పార్టీ నాయకులు బీజేపీలో చేరారు.



బీజేపీలో చేరుతున్న మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి

# ఎన్నికల తర్వాత గ్యారెంటీల అమలు

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, మే 5: పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని జయప్రకాశ్‌నగర్, బండమీదిపల్లి, పెద్దపల్లి, చిన్నపల్లి, వల్లూరు తదితర గ్రామాలు, తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చైతన్య, బూర్లవెంకటయ్య, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి ఉన్నారు.



బండమీదిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

## హోం ఓటింగ్‌ను పరిశీలించిన అబ్జర్వర్

జడ్చర్ల, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా 85ఏళ్లు పైబడిన వృద్ధులు, నడవలేని వికలాంగులకు ఎన్నికల కమిషన్ వారు ఇంటి వద్దే ఓటు వేసేందుకు అవకాశం కల్పించింది. అందులో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలో హోం ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఆదివారం జడ్చర్లలో హోం ఓటింగ్ జరుగుతుండటంతో ఆ ఓటింగ్‌ను ఎన్నికల అబ్జర్వర్ షెవాంగ్ గ్యాచో భూటియా పరిశీలించారు. జడ్చర్ల నియోజకవర్గంలో హోం ఓటింగ్‌కు 174మంది దరఖాస్తు చేసుకోగా, 82మంది హోం ఓటింగ్ వేయడానికి అర్హత పొందారు. ఇప్పటి వరకు 65మంది తమ ఓటుహక్కును వినియోగించుకోగా, నలుగురు గైర్హాజరయ్యారు.

***ఓటు హక్కును వినియోగించుకోవాలి..***

మహబూబ్‌నగర్ అర్బన్, మే 5: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో స్వీప్(సిస్టమెటిక్ ఓటర్స్ ఎడుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టీసిపేషన్) ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కళాజాత బృందాలతో ఓటర్లను ఆకట్టుకునేలా పలు కార్యక్రమాలను ప్రదర్శించారు. ట్రాన్స్ జెండర్స్ తమవంతుగా ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్‌సీసీ బృందాలు ర్యాలీలో కవాతు నిర్వహిస్తూ నినాదాలిచ్చారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ సుమన్, మున్సిపల్ కమిషనర్, ఎన్నికల అధికారులు, ఐసీడీఎస్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణాలకే విలువ లేనప్పుడు ఎలక్షనెందుకు?

పాలమూరు, మే 5: మహబూబ్‌నగర్ ఎదిర, దివిటిపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు చేస్తున్న అమరరాజా బ్యాటరీ కంపెనీనీ ఎత్తివేయాలని వార్డు కౌన్సిలర్ యాదమ్మ, మాజీ కౌన్సిలర్ శివశంకర్, మాజీ సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం వార్డు గ్రామ పంచాయతీ భవనం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ యాదమ్మ మాట్లాడుతూ కాలుష్యం వెదజల్లే అమరరాజా బ్యాటరీ కంపెనీ మాకు వద్దని ప్రజల ప్రాణాలే ముఖ్యమన్నారు. మా ప్రాణాలను లెక్కచేయకుండా ఇక్కడ కాలుష్య కంపెనీలను స్థాపిస్తే.. మాకే రక్షణ లేనప్పుడు మాకు ఎమ్మెల్యేలు ఎందుకు, ఎంపీలు ఎందుకు అని ప్రశ్నించారు. అమరరాజా బ్యాటరీ కంపెనీని ఎత్తివేయాలని నినాదాలు చేశారు.

## సినీనటుడి చేతుల మీదుగా బ్లాక్‌బెల్ట్

భూత్పూర్, మే 5 : మండలంలోని తాటిపర్తికి చెందిన కరాటే మాస్టర్ కృష్ణమాచారి సినీనటుడు సుమన్ చేతుల మీదుగా బ్లాక్‌బెల్ట్ అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో జీకే షోటోఖాన్ డూ ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమాచారికి బ్లాక్‌బెల్ట్, సర్టిఫికేట్‌ను అందజేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఇలియాస్ సిద్ధిఖీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

ఊట్కూర్/మాగనూరు, మే 5: మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఈసారి ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని బీజేపీ సీనియర్ నాయకుడు, ఎన్ఆర్ఐ కృష్ణ చైతన్యరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పులిమామిడి, ఊట్కూర్, పగిడిమర్రి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాగనూరు మండలంలో బీజేపీ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి

ఊట్కూర్/మాగనూరు, మే 5: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని మాజీ విండో చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం తిమ్మారెడ్డిపల్లితండా, నిడుగుర్తి, లక్ష్మీపల్లి, పెద్దజట్రం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మాగనూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## మక్తల్‌లో చిన్నపాటి వర్షం

మక్తల్ టౌన్, మే 5: మక్తల్‌లో ఆదివారం సాయంత్రం చిన్నపాటి వర్షం కురిసింది. ఇలా వచ్చి అలా నిలిచిపోవడంతో పట్టణవాసులు తీవ్ర నిరాశ చెందారు. భరించలేని ఎండ, ఉక్కపోతతో నిత్యం ఇబ్బందిపడుతున్న వారంతా, చిరుజల్లులకు ఎంతో సంబరపడ్డారు.

## కారుకొండలో అథ్లెటిక్స్ శిక్షణ శిబిరం

నవాబ్‌పేట, మే 5: మండలంలోని కారుకొండ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఆదేశానుసారం ఆదివారం అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరాన్ని జీహెచ్‌ఎం దశరథ్‌నాయక్ ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. 16ఏండ్ల లోపు బాలబాలికలకు ఈనెల 30వ తేదీ వరకు అథ్లెటిక్స్‌లో శిక్షణ ఉంటుందని తెలిపారు. శిబిరానికి తమ వంతు సహకరిస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ శ్రీనివాస్, గ్రామస్తులు చంద్రకుమార్, రమేశ్, లోకనాథ్ పాల్గొన్నారు.